# పోస్టుమేన్ రామయ్య

రచన
శ్రీమతి వసంత, ఆర్.

అది ఎండాకాలము. మే నెల కావడమువలన ఎండలు విపరీతంగా వుంది. ఆ రోజు మధ్యాహ్నం లెటర్సు బట్వాడా చేసి పోస్టుమేన్ రామయ్య ఉసూరుమంటూ ఆఫీసుకు వచ్చి స్టాపు రూములోని టేబుల్ మీద, తన బ్యాగును విసరి, బడలికగా కుర్చీలో కూర్చున్నాడు.

తలమీద సీలింగు ఫేన్ తిరగకుండా వుండడం చూచి, అప్పుడే లోపలకు వచ్చిన సత్యాన్ని చూచి విసుగ్గా, 'ఒరేయ్ సత్యం! ఇలా ముందమోపి ఫేను స్విచ్ వేయరా!' అన్నాడు.

సత్యం గబగబ వచ్చి ఫేను స్విచ్ ఆన్ చేశాడు. ఫేను కూడా రామయ్యను చూచి భయపడుతూ, వేగంగా తిరగడం ఆరంభించింది.

రామయ్య చాలా చురుకైనవాడు, బుద్ధిమంతుడు. ఆ పోస్టాఫీసులో 8 మంది పోస్టుమేన్సు వుంటున్నారు. అందరికన్న చాలా సీనియర్. ఇంకా అతనికి 7 సంవత్సరాలు సర్వీసు వుంది. అతని తర్వాత మిగతావాళ్ళు జూనియర్లు. వారికి ఏదైనా సందేహాలు వస్తేను, క్లిష్ట పరిస్థితులు వుంటేను, రామయ్య సులభముగా తీర్చేవాడు. అందువలన రామయ్య అంటే అందరికి గౌరవము, అభిమానము వుండేది.

రామయ్యకు యిద్దరు కుమార్తెలు, ఒక కొడుకు. అతని భార్య సీతమ్మ చనిపోయి రెండు సంవత్సరాలు అయింది. పెద్దకూతురుకు మంచి సంబంధం చూచి పెండ్లి చేశాడు. ఇక రెండో అమ్మాయికి పెళ్ళి సంబంధం కుదిరింది. పెండ్లికి 15 రోజులు వుంది. కాని తన కూతురికి పెండ్లి వుంటేను సెలవు పెట్టక తన డ్యూటీ తాను చేసుకరాసాగాడు. కొడుకు ఎస్. ఎస్. ఎల్. సి. చదువుతున్నాడు.

రామయ్యకు చదువు లేదు కావున ప్రమోషను లేకుండా, ఆ వుద్యోగంలోనే వుంటూ వచ్చాడు. కొందరు సీనియర్లు పోస్టుమేన్లకు ఎక్కువ పనులు యిస్తేను వూరుకోరు. కాని రామయ్య కష్టపడి పనిచేయాలని సోమరులై వుండకూడదని, సంతోషంగా ఎటువంటి కష్ట పనులైనా చేసేవాడు.

సత్యం మంచివాడు. బి.ఎ. దాకా చదివాడు. తండ్రి లేడు, తల్లి మాత్రం వున్నది. ఎక్కడా వుద్యోగం దొరక లేనందువలన టెంపరరీగా పోస్టుమేను పని చేస్తున్నాడు. అక్కడ వున్న వారిలో ఎవరైన సెలవు పెడితే వారి బీటుకు లెటర్లు బట్వాడా చేసేవాడు.



ఇలా 5 సంవత్సరాలుగా పనిచేస్తూ వుంటే అతనికి యింకా పర్మనెంటు కాలేదు. ఫేన్ గాలిలో తన బడలికను తీర్చుకుంటూ కుర్చీలో కాళ్ళుచాపి కూర్చొని వున్నాడు రామయ్య.

సత్యాన్ని చూచి, 'ఒకేయ్ సత్యం! అమ్మాయి పెండ్లికోసం ఒకరిని డబ్బు అడిగాను. వారిని చూచి వస్తాను. సాయంకాలం రావడం ఆలస్యం అవుతుంది. ఈ వంద రూపాయలు యింటిలో యిచ్చి, నీవు యింటికి వెళ్ళు' అని అందించాడు.

సత్యం దానిని తీసుకొని జేబులో వుంచు కొన్నాడు.

రామయ్య ఆలోచిస్తూ 'ఆ మరచాను! అమ్మాయి పెండ్లికి అట్టే ఎక్కువ రోజులు లేవు. నీవు మీ అమ్మతో చెప్పి సెలవుల్లో యింటికి వచ్చేసెయ్యి! ఏదైనా కొన్ని పనులు జరుగు తుంది' అన్నాడు.

సత్యం 'అలాగే' అని తలవూపి 'మిమ్మల్ని పోష్టుమాష్టరు రమ్మంటున్నారు' అని అన్నాడు.

రామయ్య విసుగ్గా 'ఏమిటి ఆ దొరగారి



" శ్రీ బాలసుబ్రహ్మణ్య "

IS - 325

పంపులు - మోటార్లు

BMF

శ్రేష్ఠమైన లోహాలతో పనితనంలో అనుభవంగల నిపుణులచే తయారుచేస్తున్నాము.



విశేషాంశాలు

- స్వల్ప విద్యుచ్ఛక్తితో అధికంగా మంచినీళ్ళు,
- ఎక్కువ కాలం మన్నికకు నమ్మకమైనది,
- నిశ్శబ్దంగా పరుగు,
- శ్రేష్ఠమైన తయారింపులు,
- ఖర్చు తక్కువ.

: తయారించువారు :

బాలసుబ్రహ్మణ్యా ఫౌండరి

పటేల్ రోడ్ (ఫోన్ నెం. 24318) కోయంబత్తూరు - 641 009.

అసోసియేట్ ట్రేడర్స్ (డక్కన్) నెం. 857-3, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్ (ఎ. పి.)

ఏదపని ముంచుక వచ్చింది. కాస్సేపయినా గాలి పీల్చుకోరాదు. వస్తాపదా ' అని అన్నాడు. సత్యంకు రామయ్య అంటే భయం, భక్తి గౌరవమర్యాదలు వుంది. ఎదురుగా చూస్తూ వెళ్ళాడు సత్యం.

మరో రెండు నిముషాలకు పోష్టుమాష్టరు గదికి వెళ్ళి ' సార్ ! పిలిచారా ' అని అన్నాడు రామయ్య.

పోష్టుమాష్టరు లోలోన భయపడుతూ పైకి ధైర్యంగా ' రామయ్యా! ఇతను 18 వ వార్డు 182 ఇంటి నెంబరు యజమాని. పేరు కె. రామనాధం. వారి పేరున రిజిష్టరు కవరు వచ్చివుంటే చూడు ' అన్నాడు.

రామయ్య విసుకుగా అతని ముఖం చూచి, కె. రామనాథం జెస్ట్ సీయూ అని లోనికి వెళ్ళాడు. పోష్టుమాష్టరు ఒకప్పుడు రామయ్య క్రింద జూనియర్ గా పనిచేసినవాడు. అతనికి క్వాలిఫికేషన్ ఉండబట్టి పోష్టుమాష్టరుగా ప్రమోషన్ వచ్చింది. కాని రామయ్య మాత్రం గోడమీది నిచ్చెనలాగా అలాగే వుండిపోయాడు.

రామయ్య మరో పది నియిషాలకు వచ్చి ' మిష్టర్ రామనాధం! మీకు రిజిష్టరు కవరు వచ్చి వారం రోజులు అయింది. టైమ్ అయిపోవడంవలన ఆ రిజిష్టరును నిన్నటి దినం రిటర్న్ చేశాము. ఇక మీరు వెళ్ళవచ్చును. అన్నాడు కోపంగా.

ఆ వచ్చిన మనిషి పోష్టుమాష్టరుతో ' సార్! ఆ లెటరువలన 40 వేల రూపాయలు సరకు అందకుండా పోతుంది. అందులో రైల్వే R.R. వుంది. అది లేకపోతే సరకు అంతా వెళ్ళిపోతుంది. ప్లీజ్ ఎలాగైనా ఆ లెటరు కావాలి' అని ప్రాధేయపడ్డాడు.

రామయ్య పోష్టుమాష్టరును చూచి ' సార్! ఇతను బాగా తెలుసు, తాను అందరికంటే గొప్పవాడని చాలా గర్వం. ఒకరోజు నన్ను చూచి ' ఏమిటి పోష్టుమేన్ ! లెటర్లు నాకు సరిగా అందటంలేదు. ఆలస్యంగా నాకు వస్తూ వుంది. ఇలా చేశావంటే యీ ఏరియానుండి మార్చేస్తాను జాగ్రత్త! అని బెదిరించాడు. మరియు వారి ఇంటి లోపలకు రాకుండా వుండే విధంగా కుక్కను పెంచుతున్నాడు.

ఒకరోజు కర్మంచాలక, నాకు తెలియకుండా అతని పేరున వచ్చిన రిజిష్టరు లెటరు యివ్వడానికి వెళ్ళాను. అంతే ఆ కుక్క నా మీద పడింది. ఎలాగో తప్పించుకొని ప్రాణాలతో బయటపడ్డాను. అని ప్రక్కకు తిరిగి...

' మిష్టర్ రామనాథం! మీ రిజిష్టరు కవరు,

మీ కోసం...
మేము
SNH
తయారిస్తున్నాము.
శ్రీ నిత్యా బనియన్లు
* బనియన్లు - జెట్టీలు.
* ఫాన్సీ కలర్ రకాలు.
: వివరములకు :
Sri Nithya Hosieries
11-C, Ramaiah Colony.
TIRUPUR - 638 602.

వచ్చి వారంరోజులు అయినది. దాన్ని నిన్ననే త్రిప్పి పంపించేశాను, నన్ను ఎక్కడకైనా మార్చాలనుకుంటే ముందు ఆ పని చేయండి. నా డ్యూటీ ప్రకారం చేశాను,' అని చెప్పి వెళ్ళాడు.


పోష్టుమాష్టరు కోపంగా 'ఏమండీ! పోష్టుమేన్ అంటే మీకు అంత కేవలంగా వుందా! అతనితో ఎందుకు మీరు సహకరించరు. మీ తెలివితక్కువ తనమువలన మీరే బాధపడతారు. పైగా ఇంట్లో కుక్కను పెంచుతారా? ఇలా వుంటే మీకు నా లాంటివాళ్ళు ఎలా సహాయం చేస్తారు చెప్పండి' అన్నాడు.

'సార్! బుద్ధి గడ్డితిని అలా చేశాను నన్ను క్షమించండి' అని దీనంగా అంటూవుంటే—

'నేను క్షమించడం కాదండి. ఇంటియందు కుక్కలను అదుపులో వుండే విధంగా చూచుకోండి. రామయ్యకే క్షమాపణ చెప్పుకోండి. ఇకమీదట అయినా మీ వుత్తరాలు సక్రమంగా అందే విధంగా చూచుకోండి వెళ్ళండి' అన్నాడు పోష్టుమాష్టరు.

రామనాథం రామయ్య దగ్గరకు వెళ్ళి దీనంగా 'రామయ్యా నన్ను క్షమించు. నా చేతులారా నేనే నాశనం చేసుకున్నాను. అంతా నా చాలనికాలం వస్తాను' అని వెళుతూ వుంటే—

రామయ్య 'ఆగండి' అని తన బేగులో వెతికి రిజిష్టరు కవరుతీసి యిస్తూ 'ఇదిగో వీటిలో సంతకంపెట్టి తీసుకోండి' అన్నాడు.



ఎస్. ఎస్. ఐ. వారి
అపూర్వ తయారింపులు

• డొమెస్టిక్ పంపులు,
• సింగిల్ ఫేస్, 3 ఫేస్ మోటారులు,
• ఎస్. ఎస్. ఐ. యూనిట్ ఎలెక్ట్రిక్ పంపింగ్ సెట్సు

★

: తయారించువారు :

Phone: 30219

**Sree Siddha Industries**

4/387, Avanashi Road, P. N. Palayam

COIMBATORE - 641 037.

రామనాథం సంతోషంతో ఆ రిజిష్టరు కవరు తీసుకొని సంతకం పెట్టి 'రామయ్యా! నీవు చేసిన సహాయం జన్మలో మరచిపోను' అని అంటూ వుంటే—

'అవేమి అక్కరలేదులెండి. మా వంటి వాళ్ళుకూడ మనుషులేనని, వాళ్ళను మంచిగా చూడడం నేర్చుకోండి' అని హితోపదేశం చేశాడు. ఇలాగ రామయ్య ధర్మమా అంటూ ఆ పెద్దమనిషికి తెలివి వచ్చింది.


ఒకరోజు సుబ్బారావు అనే పోస్టుమేను అశోక్‌నగర్ లేఔట్‌కు వెళ్ళుతూ వుండగా ఎదురుగా వచ్చే రామయ్యను చూచి—

'ఏమిటి సుబ్బారావు! చాలా దూరం వెళుతున్నావా? ఏమిటి సంగతి' అన్నాడు.

'అన్నా! నాకు M.O. బీటు! ఏం చెప్పమంటావు అన్నా! యీ వీధి చివర రాజారాం అనే అతను వుంటున్నాడు. అతనికి ప్రతివారం 50 రూపాయలు M.O. వస్తూ వుంటుంది. రెండు ఫర్లాంగులు యీ ఎండలో నడచివెళ్ళి యిస్తే ఒక గ్లాసు మంచినీళ్ళు అయినా ఇవ్వడు. హు...మన డ్యూటీ చేయాలి కదా! అందుకే వెళుతున్నాను' అని తన బాధను తెలిపాడు.

రామయ్య 'అంతటి పిసినారా ఆ పెద్దమనిషి' అని ఒక నిముషము ఆలోచించి 'సుబ్బారావు నీతో నేనూ వస్తాను పద. ఈ రోజు వాని పిసినారితనాన్ని వదలుగొడుతాను' అని అతని తపాల సంచి తాను తీసుకొని, తన సంచి అతనికి యిచ్చి యిరువురు కాలినడకను ప్రారంభించారు.

(సశేషం)



బనియన్ల తయారీలలో
మాదొక ప్రత్యేకత
అందుకే...
"టిప్ టాప్ బనియన్లు"
నాణ్యమునకు ప్రసిద్ధి చెందియున్నది.
"టిప్ టాప్"
బనియన్లు కొని ధరించి ఆనందించండి.
—: తయారించువారు :—
Tip Top Hosiery Mfrs.,
35-28, Dharapuram Road,
TIRUPUR-638 604.